


2 లో..

## అభివృద్ధి నినాదం కాదు అది మా విధానం

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 29 ఆగస్టు 2025 పేజీలు : 14

# దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ఆగస్టు 28(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె శాలిగౌరారం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక సందర్శించి జాతీయ కుటుంబ ప్రయోజనం కింద వచ్చిన దరఖాస్తుల వివరాలను ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, తహసిల్దారు జమీరుద్దీన్ లను అడిగి తెలుసుకున్నారు. కాగా ఏప్రిల్ 1,2017 నుండి మండలంలో 176 మరణాలు సంభవించగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 73 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 23 దరఖాస్తులను ...మిగతా 2లో





## సాగర్‌ను సందర్శించిన 23 దేశాల ప్రతినిధులు

### బుద్ధవనం అద్భుత నిర్మాణాలను సందర్శించిన విదేశీయులు

**నాగార్జునసాగర్ ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను బుధవారం 23 దేశాలకు చెందిన 27 మంది ప్రతినిధులు సందర్శించారు.నేపాల్ శ్రీలంక,రష్యా, వియత్నాం, జింబాబ్వే,నైజీరియా, ఎతోపియా,సౌత్ సూడాన్,టాన్జేనియా, జమైకా,జోర్డాన్ మొదలగు 23 దేశాల ప్రతినిధులు ఈ నెల 15వ తేదీ నుండి హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో వీరు వివిధ రంగాలలో నూతన ఆవిష్కరణలు అభి వృద్ధి అనే అంశంపై శిక్షణ పొందుతున్నారు.ఈ నెల 30వ తేదీతో ఈ శిక్షణ ...మిగతా 2లో

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

2 లో..



## సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం



వార్త 13లో

## ప్రసవాల సంఖ్యను పెంచాలి

2 లో..



# దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి



(మొదటి పేజీ తరువాయి)

పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగిందని తహసిల్దార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద లబ్ధిదారులకు మేలు చేకూర్చేందుకు గాను దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలను వేగవంతం చేసి శనివారంలోగా ఆర్డిఓ ద్వారా ఆన్లైన్ లో పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీల తుది ఓటర్ జాబితా ప్రచురణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలను ఎంపీడీవో జ్యోతిలక్ష్మి ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శాలి గౌరారం నుండి ఊట్కూరు వెళ్లే రహదారిలో లో లెవెల్ కాజ్ వే పై నీరు ప్రవహిస్తుండగా పరిశీలించారు.అలాగే ఉట్కూరు నుండి బండమీదిగూడెం వెళ్లే రహదారి వద్ద కూడా రోడ్డుపై నీరు ప్రవహిస్తున్నదని తెలుసుకొని పరిశీలించి పరిస్థితిపై నివేదిక సమర్పించాలని తహసిల్దారు, ఎంపీడీవోలను ఆదేశించారు.

# ప్రసవాల సంఖ్యను పెంచాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నార్కట్ పల్లి, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి ):**

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె నార్కెట్ పల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి, ఏఎన్ సి,మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించిన అనంతరం ప్రసవాలు, గర్భిణీ స్త్రీల సంఖ్య, ఏఎన్ సి పరీక్షలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిహెచ్ సి లలో సాధారణ ప్రసవాలను పెంచాలని చెప్పారు. కుక్క కాట్ల వివరాలను సైతం జిల్లా కలెక్టర్ అడిగారు.ప్రజలు వీధికుక్కల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించాలని, కుక్క కాటుకు గురైన వారికి రేబిస్ వ్యాధి సోకకుండా యాంటీ రేబిస్ వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ సహకారంతో కుక్కలకు స్టెరిలైజేషన్ చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువగా ఉన్నందున గ్రౌండింగ్ ను పెంచాలని చెప్పారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులను అడిగి తెలుసుకున్నారు. కాగా నార్కెట్ పల్లి మండలంలో మొత్తం 308 మరణాలు సంభవించగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి 158 దరఖాస్తులు రావడం జరిగిందని, వాటిని పరిశీలిస్తున్నట్లు తహసిల్దార్ ఎంపీడీవోలు జిల్లా కలెక్టర్ కు వివరించారు.తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్, తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ

**వలిగొండ ఆగస్టు 28(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, పి ఆర్ ఫౌండేషన్ అధినేత పి వి శ్యామ్ సుందర్ రావు గారి జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కృష్ణమైసొల్ల మచ్చ గిరి, దోగుపర్తి సంతోష్,రేగురీ అమరేందర్, బర్ల మల్లేశం,ఎర్రబోలు జంగయ్య, ఎల్లంకి మురళి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి నినాదం కాదు అది మా విధానం :ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ప్రజల సమస్యకై మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్

గ్రామ స్వరాజ్యం స్వప్నం కాబోతుంది.

ప్రజా ప్రభుత్వం చేస్తుంది దాన్ని సాకారం.

ప్రగతి దారి పడుతున్న పల్లెలు, పట్టణాలు.

**మల్లేపల్లి, ఆగస్టు 28, ( ప్రజాజ్యోతి)**



కొండమమల్లే పల్లి మండల కేంద్రంలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పర్యటించి,గ్రామ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరిస్తున్న దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్,వివిధ వార్డులలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకోని తక్షణమే పరిష్కారం చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ను సందర్శించిన 23 దేశాల ప్రతినిధులు

(మొదటి పేజీ తరువాయి)



ముగియనుంది.ఈ శిక్షణలో భాగంగా బుధవారం నాడు టీం కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ ను సందర్శించారు.సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునకొండ ను చేరుకొని అక్కడ పురావస్తు మ్యూజియాన్ని, మాన్యుమెంట్స్ ను సందర్శించారు. అనంతరం నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను,నాగార్జునసాగర్ లో తెలంగాణ టూరిజం నిర్మించిన బుద్ధవనాన్ని సందర్శించారు.బుద్ధ వనం వివరాలకు సంబంధించిన వీడియోని వీక్షించిన అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో ధ్యానం





చేశారు అనంతరం బుద్ధ చరిత వనం,ధ్యానవనం,స్తూప వనాలను సందర్శించారు.వీరికి స్థానిక టూరిజం గైడు సత్యనారాయణ నాగర్జున కొండ చారిత్రక విశేషాలను,నాగార్జునసాగర్ ప్రాజెక్టు వివరాలను,బుద్ధవనం విశేషాలను వివరించారు.వీరితోపాటు డి ఆర్ డి ఎ పి డి శేఖర్ రెడ్డి,పెద్దవూర తాసిల్దార్ రఘు,సాగర్ సిఐ శ్రీను నాయక్,సాగర్ డ్యాం ఈ ఈ,నాగేశ్వరరావు,ఎ ఇ కృష్ణయ్య బుద్ధవనం అధికారులు శాసన,రవిచంద్ర, రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డి,సాగర్ ఎస్ ఐ ముత్తయ్య,ఎస్ పి ఎఫ్ ఎస్ ఐ రఘు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## లబ్ధిదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు

## కాంట్రాక్టర్ తో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**ఆలేరు, ఆగస్టు 2(ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు కేటాయించిన అన్ని ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయా, ఇంకా ప్రారంభించని పనులు ఉంటే వాటిని తక్షణమే ప్రారంభించాలి అని కలెక్టర్ సూచించారు. గ్రామంలో ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి మేస్త్రీకి ఎంత చెల్లిస్తున్నారు అని ప్రశ్నించారు. దానికి వారు స్క్వేర్ ఫీట్కు రూ.350 తీసుకుంటున్నారు అని సమాధానం ఇవ్వడంతో, రేటు ఎక్కువగా వసూలు చేస్తున్నారని అభిప్రాయపడి, వెంటనే మేస్త్రీతో మాట్లాడి ప్రభుత్వ నిర్ణయించిన రేటుకు మించి తీసుకోరాదని ఎంపీడీఓకు ఆదేశాలు జారీ చేశారు.ఇప్పటి వరకు నిర్మాణ పనులు పూర్తి అయినంతవరకు లబ్ధిదారుల అకౌంట్లలో డబ్బులు జమ అయ్యాయా? అని విచారించారు. ఏమైనా పెండింగ్లో ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకువచ్చి, లబ్ధిదారుల ఖాతాలలో నిధులు జమ అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో ఎంపీడీఓ, గ్రామస్థాయి అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు



కోదాడ టౌన్,ఆగష్టు 28(ప్రజా జ్యోతి)

కోదాడ పట్టణంలోని ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్లో జోనల్ ఇన్చార్జ్ స్నేహలత, ప్రిన్సిపాల్ పుల్లయ్య ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్నేహలత మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. మొదటి పూజలు అందుకునే వినాయకుని యొక్క విశిష్టతను తెలియజేశారు. ప్రిన్సిపాల్ పుల్లయ్య మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో మా విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. అందరికీ దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందించిన డాక్టర్ వేణుదార్ రెడ్డి



కొండమల్లేపల్లి, ఆగస్టు 27,( ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలోని కోలు ముంతల పహాడ్ గ్రామపంచాయతీ మంత్రియ తండకు చెందిన ఆంబోతు హరి గత కొద్ది రోజుల క్రితం గడ్డి మందు తీసుకొని హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. హరి యొక్క కుటుంబం నిరుపేద కావడంతో అంతక్రియలు చేయడానికి కనీసం ఖర్చుల నిమిత్తం లేకపోవడంతో ఇట్టి విషయాన్ని కోల్మంతల్ పహాడ్ గ్రామ పెద్దలు వారి దృష్టికి తీసుకెళ్లగా డాక్టర్ వేణు రెడ్డి స్పందించి వెంటనే దహన సంస్కారాల నిమిత్తం (5000/-) ఐదువేల రూపాయలను అందించి హరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు వారి పిల్లలకు అండగా ఉంటానని తెలిపారు.

## అభినవ యూత్ మట్టి గణపయ్య విగ్రహాల పంపిణి

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)

మున్సిపాలిటీలోని భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం రోజున వినాయక చవితి సందర్భంగా పర్యావరణ సంరక్షణలో భాగంగా 800 మట్టి గణపతుల విగ్రహాలను భక్తులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు కడవేరు వెంకటేశం మార్కండేయ స్వామి అధ్యక్షులు డా.సీత సత్యనారాయణ యువజన సంఘము అధ్యక్షులు జోగు రవీందర్ కార్యదర్శి వేముల నరేష్ సహాయ కార్యదర్శి మహేశ్వరం ప్రసాద్ కోశాధికారి వల్లలా బాలరాజు సహాయ కోశాధికారి కొయ్యడ లింగస్వామి సాంస్కృతిక కార్యదర్శి గుండు శ్రీధర్, బిజ్జా బాలకృష్ణ, క్రీడాల కార్యదర్శి సిద్దుల దయాకర్, గుజ్జ పద్మరుషి సభ్యులు వర్కాల గణేష్ కుమార్ గంజి నర్సింహా, జోగు లక్ష్మీనరాయణ, చిట్టిపోలు శంకర్ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



వలిగొండ ఆగస్టు 28(ప్రజాజ్యోతి ప్రతినిధి) :

ప్రభుత్వం ఇండ్లు లేని నీరు పేదలకు అందిస్తున్న ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలించి ఆయన నిర్మాణ పనులు వేగవంత%శీ% చేయాలని లబ్దిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన కొంత మంది లబ్ధిదారులు ఇప్పటివరకు పనులు ప్రారంభించని వారికి నోటీసులు జారీ చేయూయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఇప్పటివరకు పనులు ప్రారంభించని వారు వెంటనే ముగ్గులు పోసి పనులు ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి సందీప్ రెడ్డి, హౌసింగ్ ఏ ఈ కిరణ్, బాబు, గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి: ప్రజలకు ఎస్ఐ క్రాంతి కుమార్ సూచనలు



నార్కట్ పల్లి, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి):

వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై, డి క్రాంతి కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు పరిమిత వేగంతో నడపాలని, గణేష్ మండపాల వద్ద జాగ్రత్తలు వహించాలని, పొలాల్లో ఉన్నప్పుడు రైతులు సెల్ ఫోన్ లో మాట్లాడవా కూడదని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రమాదానికి దారితీస్తుందన్నారు. వర్షం కురుస్తున్న సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళకూడదు అన్నారు.

## రైల్వే లోలెవల్ బ్రిడ్జి వద్ద ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి

వలిగొండ ఆగస్టు28(ప్రజాజ్యోతి ప్రతినిధి)

: మండలంలోని ఏదుళ్లగూడెం వద్ద రైల్వే లోలెవల్ బ్రిడ్జిలో పేరుకుపోయిన నీటిని తొలగించి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామీ అన్నారు. గురువారం ఏదుళ్లగూడెం రైల్వే లోలెవల్ బ్రిడ్జి వద్ద సీపీఎం నాయకులు నిరసన తెలిపి ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జిలో వర్షానికి నిండా వరద నీటితో నిండిపోయి ప్రయాణికులు వెళ్లే పరిస్థితి లేదని, బ్రిడ్జిలోని నీటిని తొలగించి అందులో పేరుకుపోయిన మట్టిని వెంటనే తొలగించాలని, గుంతలుగా ఏర్పడ్డ బ్రిడ్జి అడుగు ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మించాలని, భారీ వర్షాలకు వచ్చే వరద నీరును బ్రిడ్జిలోకి రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అన్నారు. రైల్వే అధికారులు, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు బ్రిడ్జిని సందర్శించి ప్రయాణికుల సమస్యలు పరిష్కరించే విదంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బ




లింగం, ఏలే కృష్ణ, కొండే నర్సింహా, చేగూరి నగేష్, బొడ్డ శంకర్, భీమరాజు, శ్రీకాంత్,బాల నర్సింహా, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశోజు రాజేష్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 28(ప్రజాజ్యోతి)

:విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నారు.జిల్లా కేంద్రంలోని కృష్ణ నగర్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేశోజు రాజేష్,పిట్టల సత్య కృష్ణ పుట్టినరోజు సందర్భంగా కృష్ణ నగర్ కాలనీ కిషోర్ థియేటర్ సమీపంలో ఎనిమిదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేశారు.అనంతరం దేశోజు రాజేష్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం దాత దేశోజు యాదగిరి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.అన్నదానం పరబ్రహ్మ స్వరూపమని అన్నదానం మహాదానమని ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవరుచుకోవాలని అన్నారు.గణ నాథుడు సకల శుభాలు కల్గించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జహీర్,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నారాయణ,రాజు,వేణు,కృష్ణ,బాలయ్య,త్రినాథ్, మహేందర్,ˇహాదగిరి, శ్రీనివాస్ రెడ్డి,మిల్కిరాజు,మల్లయ్య,రామ్మూర్తి సార్,విజయ్,దేశోజు నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీ ఎన్నిక.......

మోతె జూన్ 28 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని రాంపురం తండాలో గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన గ్రామ కమిటీని గురువారం జిల్లా ఇన్చార్జి బచ్చలకూర వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిల్లా నాయకులు రామాంజనేయ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా బండ్ల రవి,మాదిగ ఎంఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గంట సైదులు మాదిగ లు ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడిగా ఇందిరాల శీను మాదిగ, ఎంఎస్పి ఉపాధ్యక్షుడిగా గంట నాగేశ్వరరావు, ఎంఎస్పి కార్యదర్శిగా గంట రాము మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శిగా గంట వీరయ్య మాదిగ. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మోతే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల అధ్యక్షులు, బైరుపంగు విజయ్ కుమార్ మాదిగ, బొర్రా సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మోతె మండల ప్రధాన కార్యదర్శి గురిజాల వెంకన్నమాదిగ, మండల ఉపాధ్యక్షుడు దైద శ్రవణ్ మాదిగ,అధికార ప్రతినిధి యాతకుల ప్రభాకర్ మాదిగ, గంట వీరబాబు,మాదిగ ప్రకాష్ మాదిగ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి

### ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య

### తెలంగాణ ఉద్యమకారుల జెఏసి జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 28(ప్రజాజ్యోతి):**

ఉద్యమకారుల కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈనెల 30 నుంచి జరిగే సమావేశాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య,తెలంగాణ ఉద్యమకారుల జెఏసి జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు.తెలంగాణ ఉద్యమకారులు 14 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమూల్యమైన సమయాన్ని కేటాయించి స్వరాష్ట్రమే ధ్యేయంగా పనిచేసి రాష్ట్రాన్ని సాధించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసేలా ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలం,నాలుగు గదుల ఇండ్ల నిర్మాణం,30 వేల పెన్షన్ సౌకర్యం కల్పించి,ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉద్యమకారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్య,వైద్యం,ఉద్యమకారులకు 20 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని కోరారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధన ఉద్యమంలో సుమారు 1200 మంది అమరులైనారని,అమరులైన కుటుంబాలను గత ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందని అన్నారు.ఇప్పటి కైనా తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పేర్కొన్నారు.



# వ్యవసాయ పనిముట్ల పై సబ్సిడీ ను రైతులు వినియోగించుకోవాలి

**కోదాడ టౌన్,ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ పనిముట్లపై ఇస్తున్న సబ్సిడీనురైతులువినియోగించుకోవాలని కోదాడ మండలవ్యవసాయ అధికారి పాలెం రజనీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయం చేస్తున్న చిన్న, సన్నకారు, ఎస్ టీ, ఎస్ సి, మహిళా రైతులకు 50 శాతం, 5 ఎకరాల పైబడి వున్న రైతులకు 40 శాతం సబ్సిడీ తో ఈ పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పరికరాలలో చేతితో లేదా బ్యాటరీతో మందు స్ప్రే చేసే యంత్రాలు 182, తైవాన్ స్ప్రేయర్లు 27, రోటావేటర్లు 8,సీడ్ ఫర్టిలైజర్ డ్రిల్ 2,పవర్ విడర్ 1,బ్రష్ కట్టర్ 02, పవర్ టిల్లర్ 02,మొక్కజొన్న పొట్టు తీసే యంత్రం 01 , గడ్డి కట్టే యంత్రం 02, ట్రాక్టర్ తో దున్నే పనిముట్లు (కల్టివేటర్, డిస్క్ హ్యారో, నాగలి, దమ్ము చక్రాలు మొదలైనవి) 12, పొలం గట్టు చెక్కే యంత్రం 02 అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.పై పని ముట్లు కావలసిన రైతులు 05 సెప్టెంబర్ వ తేదీలోగా దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ లు, ట్రాక్టర్ కు సంబంధించిన పనిముట్లు కావలసిన వారు ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్ , మండల కమిటీ తీర్మానం తో కోదాడ మండలలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి ఇవ్వాలని ఆమె కోరారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**భువనగిరి,ఆగస్ట్ 28**

(ప్రజాజ్యోతి)భువనగిరి గణేష్ ఉత్సవ సమితి, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం,అనిల్ కుమార్ రెడ్డి అధికారులను,పిలిచి గణేష్ నవరాత్రుల,సంబంధించి భువనగిరి పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను, పరిశీలించడం జరిగింది.భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం మాట్లా డుతూ,వర్షాకాలం వర్షాలు విపరీతంగా కురుస్తున్న సందర్భంగా,భువనగిరి పెద్ద చెరువు వద్ద పెద్ద ఎత్తున,నీళ్లు రావడం జరిగిందని కాబట్టి అధికారులను,పిలిపించి భువనగిరి లో,సుమారు 300 విగ్రహాల నిమజ్జనం జరిగేటట్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో,మాట్లాడినా సందర్భంగా అధికారులు స్పందించి అవసరమనుకుంటే పెద్ద చెరువు,వద్ద వెహికల్ దిగబడకుండా వన్ ఫీట్ తో సిసి రోడ్డు,కూడా అవసరం అనుకుంటే,వేసి భువనగిరి గణేష్ ఘాట్ గ ఉండేలా ఏర్పాటును చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పూజ నిర్వహించిన మాజీ కౌన్సిలర్ తాడూరి బిక్షపతి

భువనగిరి,ఆగస్ట్ 28 (ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని కుమ్మరి వాడ లో భారత యువజన సంఘం గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా,మొదటి రోజు మొదటి, పూజా కార్యక్రమం లో,మాజీ కౌన్సిలర్ తాడూరు బిక్షపతి వారి కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం



జరిగింది.ఈ సందర్భంగా,వారు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా,భారత యువజన సంఘం కుమ్మరి వాడ ఆధ్వర్యంలో గణ నాధుని నెలకొల్పడం జరుగుతుందని అన్నారు.9రోజులు వినాయకుడి వద్ద భక్తి సంప్రదా యాలతో పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు.అదే విధంగా వినాయక,మండపం వద్ద నిత్య అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేను నా కుటుంబం చేసుకున్న పుణ్యమని మొదటి పూజ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఆ గననాధుని ఆశీర్వాదం తొ భువనగిరి పట్టణ ప్రజలు సంతోషం గ ఉండాలని కోరుకున్నానని తెలిపారు.అలాగే భారత్ యువజన సంఘం నాయ కులు మాట్లాడుతూ ఆపదలో ఆదుకునే, బిక్షపతి వారి కుటుంబం ఎల్లప్పుడు వినాయక మండప కార్యక్రమం లో ముందుంటారని అడగగానే విగ్రహం ఇప్పించడం అన్నదానం చేయించడం ఇలా అనేక రకాలుగా ముందుకు వస్తుంటారని వారు వారి కుటుంబం గణనాధుని ఆశీర్వాదం తొ ఎల్లకాలం చల్లగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో భారత్ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరి వేసుకొని యువకుడు మృతి

**కోదాడ టౌన్, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి):**




ఉరి వేసుకొని యువకుడు మృతి చెందిన సంఘటన కోదాడ మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం చింతనగండ్ల రాజేష్ (20) తన అమ్మమ్మ గారి ఇంట్లో ఉంటూ రామపురం క్రాస్ రోడ్ లోని ఓ లారీ ట్రాన్స్పోర్ట్ లో ఎలక్ట్రిషన్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పండుగ కావడంతో అమ్మమ్మ ప్రసాదం తీసుకొస్తానని వినాయకుడి మండపం వద్దకు వెళ్ళింది ఈ లోపల వచ్చి చూసేసరికి ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఉన్నాడు చుట్టుపక్కల వారిని పిలవడంతో వారు ఆటోలో తరలిస్తునంగా మార్గమధ్యలో చనిపోయాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. యువకుడు ఆత్మహత్య గల కారణాలు తెలియాల్సి ఉంది.

## చేపల వేటకు వెళ్లి బాలుడు మృతి

**కోదాడ రూరల్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):**

చేపల వేటకు వెళ్లి సంఘటన బాలుడు మృతి చెందిన సంఘటన కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుక్కడపు మనోజ్ (13) కోదాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. ఈరోజు సెలవు దినం కావడంతో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు తూములోకి జారిపడి చనిపోయాడు. ఈ ఘటన చెరువులోకి వెళ్లే ఊట కాలువలో జరిగింది. గ్రామస్థులు జేసీబీ సహాయంతో తూమును పగలగొట్టి మృతదేహాన్ని బయటకు తీశారు. బాలుడి మృతితో గ్రామంలోవిషాదఛాయలు అలుముకున్నాయి.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



## గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ.

**నడిగూడెం ,ఆగస్టు 28, ప్రజా జ్యోతి :**

వచ్చే గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల కొరకు వార్డుల వారిగా సిద్ధం చేసిన ఓటర్ జాబితాను మండల వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీలలో ప్రదర్శించారు. గురువారం మండలంలోని నడిగూడెం,కాగితా రామచంద్రపురం గ్రామ పంచాయతీలలో



ప్రదర్శించిన ఒటర్ జాబితాల పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తేదీ 30-8-2025 లోపు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో తెలియజేయాలని నడిగూడెం,కాగిత రామచంద్రపురం పంచాయతీ కార్యదర్శిలు ఉమారాణి,అనిల్ లు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో. పూరీ ల్లు దగ్ధం !

**నడిగూడెం, ఆగస్టు 28, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన వారణాసి సింహాద్రి కి చెందిన పూరిల్లు విద్యుత్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది. బీరువాలో ఉన్న రెండు తులాల బంగారం, వెండి పట్టీలు, 75



వేల నగదు, వంట సామాను ,వస్త్రాలు పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులైనారు. ఇల్లు పూర్తిగా కాలిపోయి ఐదు లక్షలకు పైగా నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వారణాసి సింహాద్రి, కుటుంబ సభ్యులు కోరారు. కోదాడకు చెందిన అగ్నిమాపక సిబ్బంది హుటా హుటానా వచ్చి మంటలు ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బాధితునికి పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఓటరు జాబితా రెడీ




పాలక వీడు, ఆగష్టు 28(ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల ప్రజాపరిషత్ కార్యాలయం, పాలకీడు నందు, గురువారం రోజున అన్ని గ్రామ పంచాయతీల నందు వార్డ్ వారీగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితానే ప్రచురించడం జరిగింది. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రకారం మండలంలో మొత్తం: 21468( పురుషులు : 10358, మహిళలు : 11110) ఓటర్లు , డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రకారం మండలంలోని 186 వార్డులకు గాను 186 పోలింగ్ స్టేషన్స్ ని గుర్తించడం జరిగినది. ఎంపీడీఓ లక్ష్మి తెలిపారు.

## మొదటి అదనపు జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా ఎం.లావణ్య రాణి

### అభినందనలు తెలిపిన బార్ అసోసియేషన్ సభ్యులు

మిర్యాలగూడ, ఆగష్టు 28,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక కోర్టుల సముదాయంలో మొదటి అదనపు జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా ఎం. లావణ్య రాణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నేతి సత్యనారాయణ అలుగుబెల్లి భూపతిరెడ్డిల ఆధ్వర్యంలో న్యాయవాదులు,కోర్టు సిబ్బంది ఆమెకు పుష్పగుచ్చాలు అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జడ్జి లావణ్య రాణి మాట్లాడుతూ అందరి సహకారంతో కేసుల సత్వర



పరిష్కారం కోసం, న్యాయం తొందరగా అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుండి శ్రీనివాస్, కోశాధికారి గొడ్డేటి సాయికుమార్, కొంక వెంకన్న, గంగాభవాని, కర్ణం లింగయ్య, బాలు నాయక్, సూపరింటిండెంట్ మెందు విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

### ఓటర్ల జాబితాలో వెంటనే గుర్తించాలి - నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య

నార్కట్ పల్లి, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి):

స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితా రూపకల్పనలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన సూచనలు ప్రతి నాయకుడు కార్యకర్త తప్పనిసరిగా పాటించాలని, ఓటరు జాబితాలో బిఆర్ఎస్ సానుభూతిపరుల ఓట్ల గల్లంత కాకుండా గ్రామస్థాయిలోని ప్రతి నాయకుడు అప్రమత్తంగా పరిశీలించాలని ఆయన అన్నారు. ఎన్నికల సంఘం విడుదల చేసే ముసాయిదా జాబితాను గ్రామంలోని తనిఖీ చేసి, ఏవైనా అక్రమాలు గమనిస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. కోటరు జాబితా తయారీ ఈరోజు నుంచి ప్రారంభమై నందున ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు క్షుణ్ణంగా పర్యవేక్షించాలని, ఆగస్టు 31వ తేదీలోగా సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో అభ్యంతరాలు నమోదు చేయాలన్నారు. సెప్టెంబర్ 2న ప్రచురించే తొలి జాబితాలో బి ఆర్ ఎస్ సానుభూతిపరులు ఓట్ల గల్లంత కాకుండా తిరిగి చేర్చేలా కృషి చేయడం ప్రతి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఓటు అమూల్యమని, బి ఆర్ ఎస్ కార్యకర్తలు, సానుభూతిపరుల పట్ల ఓట్లు



ఉద్దేశపూర్వకంగా తొలగించే ప్రయత్నం చేస్తే కచ్చితంగా అడ్డుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసేఏవైనా అక్రమాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లి, వారి కుట్రలను తిప్పి కొట్టడానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు.

## వాడవాడనా కొలువుతీరిన... గణపయ్య

### పలుచోట్ల పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ దంపతులు

మిర్యాలగూడ, ఆగస్టు 28,(ప్రజాజ్యోతి):

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వాడవాడనా వివిధ రూపాలలో విఘ్నేశ్వరుడు కొలువుదీరి పూజలందుకుంటున్నాడు.

నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో శక్తి కొలది మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించారు. శాస్త్రోక్తంగా పూజలు జరిపి, ప్రసాదాలతో, భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుని కొలుస్తున్నారు. అనేకచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని పలు మంటపాల వద్ద ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), మాధవి దంపతులు సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. దామరచర్ల మండలంలోని కేతావత్ తండాలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. వివిధ పార్టీ కార్యాలయాలలో, ప్రైవేట్





సంస్థలలో ప్రత్యేక వినాయక నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా ఆనవాయితీగా మిర్యాలగూడ పట్టణంలోని గణేష్ మార్కెట్లో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు పట్టణ ప్రజలను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నిమజ్జనానికి అధికారులు వాడపల్లి కృష్ణానది వద్ద, వేములపల్లి సాగర్ ఎడమ కాలువ వద్ద అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు.

### మాజీ సర్పంచ్ పెళ్లిరోజున అన్నదానం

నార్కట్ పల్లి, ఆగస్టు 28( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలోని ఏపీ.లింగోటం మాజీ సర్పంచ్ నూకల శంకర్ హేమలత పెళ్లిరోజున వారి కూతుర్లు కలిసి నిరుపేదలకు నిస్సహాయులకు బాటసారులకు బిక్షాటన చేసేవారికీ 100మందికి అన్నదానం చేశారు. నూకల శంకర్ మాట్లాడుతూ.. నా సేవలు నా ఊరికే కాకుండా ఇతరులకు ఎలాంటి సహాయం అయిన చేయనికి సిద్ధం అన్నారు.ఈ సంస్థ 363రోజుల నుంచి ఒక్కరోజు ఆపకుండా అన్నదానం చేయడం గొప్ప విషయం. ఈచిన్న సంస్థ పెద్ద సహాయం వినాయక చవితి పండుగఅయిన సరే అన్నదానం ఆపలేదు. దీనికి దాతలు ముందుకు వస్తే బాగుంటుందని వారు తెలిపారు. కార్యక్రమం లో కూతుర్లు దీప్తి శ్రీ, దివ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.



## ముసాయిదా ఓటర్ జాబితా విడుదల....

తుంగతుర్తి,ఆగస్టు 28, (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ ల ముసాయిదా ఓటర్ల జాబితాను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శేషు కుమార్ విడుదల చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట అన్ని గ్రామాల జాబితా విడుదల చేసినట్లు చెప్పారు.ఇట్టి జాబితా పై అభ్యంతరాలు ఉన్నయెడల ఈనెల 28 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు కార్యాలయంలో తెలియజేయాలని కోరారు.



# ఈనెల 30వరకు అభ్యంతరాల స్వీకరణ

## సెప్టెంబర్ 2న తుది జాబితా విడుదల

**మిర్యాలగూడ, ఆగస్టు 28,(ప్రజాజ్యోతి):**



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఎన్నికలు -2025 షెడ్యూల్ ప్రకారం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాను ప్రదర్శనకు ఉంచారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శేషగిరి శర్మ మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీలలో 394 వార్డులలో మొత్తం 55,180 మంది ఓటర్లతో కూడిన జాబితాను, 48 ప్రదేశాలలో 394 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేస్తున్న జాబితాను అన్ని పంచాయతీలలో ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు. ఈనెల 28 నుండి 30 వరకు పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు, ఓటర్ల జాబితా పైన ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో రాతపూర్వకంగా తెలియజేయాలని కోరారు. ఈనెల 30న అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితా పోలింగ్ స్టేషన్లో ఏర్పాటుపై సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 31న వచ్చిన అభ్యంతరాలపై పరిశీలన జరిపి తుది నివేదిక తయారు చేసి, సెప్టెంబర్ రెండవ తారీఖున జిల్లా ఎన్నికల అధికారులచే తుది ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితా కరారు చేయనున్నట్లు, వాటిని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రదర్శనకు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటిండెంట్ పి కరుణాకర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# ఆచార్యనాగార్జునుని బోధనలు ఇప్పటికీ ఆచరణీయాలే

## చికాగో బౌద్ధాలయంలో ప్రసంగించిన శివనాగిరెడ్డి

**నాగార్జునసాగర్ ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)**



రెండో బుద్ధునిగా కీర్తి గడించి,సా.శ. 1-2 శతాబ్దాల్లో కృష్ణా తీరంలో శ్రీపర్వత-విజయపురిలో (ప్రస్తుత నాగార్జునకొండ)తన జీవిత చివర దశలో నివసించిన ఆచార్య నాగార్జునుడు,తన బోధనలను పొందుపరిచి రచించిన సుహృల్లేఖ ,రత్నావళి, మూలమాధ్యమి ౹కకారిక,శూన్యతాస్తపతి గ్రంథాలు ఇప్పటి తరానికి ఆచరణీయాలని ప్రముఖ బౌద్ధ పరిశోధకుడు,ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సీఈవో,డా.ఈమని శివనాగిరెడ్డి అన్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ఇల్లినాయిస్ రాష్ట్రం చికాగోలో 1944లో,రెండో ప్రపంచ యుద్ధ శిబిరాల్లో బంధితులైన జపాన్- అమెరికన్ల పునరావాస సందర్భంగా నిర్మించిన మిడ్ వెస్ట్ అమితాభ బౌద్ధాలయాన్ని గురువారం సందర్శించిన శివనాగిరెడ్డి ఆచార్య నాగార్జునుని మధ్యమమార్గం, శూన్యవాదం ,నైతిక వర్తన, సశ్శీలత,వివేకం,శాశ్వతానందాన్నిచ్చే బుద్ధుని చతురార్య సత్యాలు,ఆర్య అష్టాంగిక మార్గాలను ఆచరిస్తే ప్రస్తుత సమాజంలోని రుగ్మతలను నిర్మూలించవచ్చని తన ప్రసంగంలో వివరించారు.బుద్ధుని బోధనలు, నాగార్జునుని తాత్వికతలను ఈ తరానికి అందించి,బౌద్ధ సంస్కృతిని పరిరక్షించటానికి బుద్ధవనాన్ని నిర్మించట మైందని,దేశంలోనే అతిపెద్దదైన బుద్ధవనాన్ని దేశంలో నుంచి కాక దక్షిణాసియా,పశ్చిమ దేశాల బౌద్ధ పర్యాటకులు సందర్శిస్తున్నారని శివనాగిరెడ్డి చెప్పారు. అనంతరం చికాగో - మిడ్ వెస్ట్ బుద్దిస్ట్ టెంపుల్ ప్రధానాచార్యులు పూజ్య గ్యాదో కోనో వారి ప్రచురణలను శివనాగిరెడ్డికి బహుకరించారు.ఈ కార్యక్రమంలో చికాగో సాహితీ మిత్రులు సంస్థ కార్యదర్శి జయదేవ్ మెట్టుపల్లి పాల్గొన్నారు.

# కొలనుపాక వాగుపై యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జి నిర్మించాలి: బీజేపీ నేతలు డిమాండ్

**ఆలేరు, ఆగస్టు 28(ప్రజా జ్యోతి):**

ఎడతెరిపి కురుస్తున్న వర్షాల కారణంగా కొలనుపాక వాగు పొంగిపొర్లి ప్రవహిస్తున్నందున స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాగుపై యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జి నిర్మించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వారు ఆలేరు, కొలనుపాక మధ్య ప్రవహిస్తున్న వాగును సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల ముందు ప్రజలకు కొలనుపాక వాగుపై బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చి గెలిచిన వెంటనే శంకుస్థాపన చేశారు. కానీ ఇప్పటివరకు పనులు మొదలుపెట్టలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇరవై నెలలు గడిచినా ఒక్క హామీని కూడా అమలు చేయలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో వాగులపై బ్రిడ్జి లేకపోవడం వల్ల ఇప్పటికే చాలామంది వాహనదారులు గాయపడ్డారని, కొందరు మృతి చెందారని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొలనుపాక వాగుపై వెంటనే బ్రిడ్జి నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగ శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, మండల పట్టణ ప్రధాన కార్యదర్శులు శేషత్వం అమరేందర్, ఏలగల వెంకటేష్, ఉపాధ్యక్షుడు మాసపేట రాజు, కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్, ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి అంకం రాజు, బూత్ అధ్యక్షులు గడ్డం సందీప్, శ్యామల శ్రీకాంత్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గిరిబోయిన పరశురాములు, కొత్తపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి: జిల్లా కలెక్టర్ ఆకస్మిక

**ఆలేరు, ఆగస్టు 28(ప్రజా జ్యోతి):**



వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులకు లోను కాకుండా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం ఆలేరు మండలంలోని షారాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని అటెండెన్స్ రిజిస్టర్, ఓపీ రిజిస్టర్లను పరిశీలిస్తూ ప్రతిరోజు ఎంత మంది రోగులు వచ్చారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు (మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్) వ్యాప్తి చెందుతున్న కారణంగా గ్రామాల్లో వైద్య శిబిరాలు ( మెడికల్ క్యాంపులు ) నిర్వహిస్తున్నారా అని ప్రశ్నించారు. అప్రమత్తంగా ఉండాలని, వైద్య సాలము అందించేందుకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సిబ్బందికి అత్యవసర సూచనలు చేశారు.గ్రామాల్లో సీజనల్ జ్వరాలు గుర్తించిన వెంటనే రోగులను జిల్లా ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేలా చూడాలని వైద్యులకు సూచించారు. గత నెలలో ఆసుపత్రిలో ఎన్ని నార్మల్ డెలివరీలు జరిగాయో రికార్డులు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలతో వైద్యులు నిరంతరం మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు.ప్రజలకు వైద్య సేవలు అందించడంలో క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని హెచ్చరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి ప్రాంగణాన్ని, మెడికల్ స్టోర్‌ను, ల్యాబ్ సదుపాయాలను పరిశీలించారు. గ్రామీణ ప్రజలు సులభంగా ఆసుపత్రి సేవలు పొందేలా వైద్యాధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఇంకుడుగుంత నిర్మాణానికి శంకుస్థాపన

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)**

మండలంలోని జలాల్‌పూర్‌లో గల కేజీబీవీ పాఠశాలను జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఇంకుడుగుంత నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలోని ఇందిరమ్మ హౌసింగ్ పథకం లబ్ధిదారుల గృహాలను సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్. భాస్కర్, ఏపీవో కృష్ణమూర్తి, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ ఇందిర, టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ అమృత, కారోబార్ భార్గవి, పాఠశాల సిబ్బంది ఇందిరమ్మ హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలి...




**తుంగతుర్తి,ఆగస్టు 28, (ప్రజా జ్యోతి):**

భవన నిర్మాణ కార్మికుల చట్టాలను ప్రభుత్వం సక్రమంగా అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనంతుల మల్లయ్య, ఎలుక సోమయ్య గౌడ్ లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల మహాసభలు పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు మళ్లించే ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు.దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న1996 భవన నిర్మాణ కార్మిక చట్టం ను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ కంపెనీల ఆధ్వర్యంలో కాకుండా నేరుగా వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అర్హులకు చేరువ చేయండి

## డేటా సేకరణ, దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం



**నల్లగొండ, ఆగస్టు 28,( ప్రజాజ్యోతి ప్రతినిధి ):**

కుటుబ పెద్దను కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు ఆసరాగా ఆర్థిక సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అర్హులైన వారందరికీ చేరువ చేసేందుకు అధికారులు కృషి చేయాలని, డేటా సేకరణ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.గురువారం ఆమె ఈ విషయంపై ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 2017, ఏప్రిల్ నుండి ఇప్పటివరకు 33,600 మరణాలు సంభవించగా,ఆయా మండలాల నుండి జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి కేవలం 3,121 దరఖాస్తులు మాత్రమే వచ్చాయన్నారు. దరఖాస్తుల సంఖ్య పెరగాల్సి ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ కుటుంబ ప్రయోజనం పథకానికై సేకరిస్తున్న డేటాలో భాగంగా కొన్ని మండలాలు బాగా చేయడం జరిగిందని, మరికొన్ని మండలాలలో పురోగతి తక్కువగా ఉందని, అలాంటి మండలాలు తక్షణమే వేగవంతం చేయాలని ఆదేశించారు. దేవరకొండ, నల్గొండ, మిర్యాలగూడ డివిజన్లో ఆయా మండలాల నుండి తక్కువ ధరఖాస్తులు వచ్చాయని, చండూరు డివిజన్లో దరఖాస్తుల ప్రక్రియ, డేటా సేకరణ బాగుండడం పట్ల ఆమె ఆ డివిజన్ లోని మండలాల అధికారులను అభినందించారు. శనివారం నాటికి దరఖాస్తులను తహసిల్దార్ లు ఆర్డీవోలకు పంపించాలని ఆమె ఆదేశించారు. ఎంపీడీవోల ద్వారా వచ్చిన దరఖాస్తులు,వారు స్వీకరించిన దరఖాస్తులను తహసిల్దారులుఏకకాలంలో పరిశీలన పూర్తి చేసి ఆర్డీవోకుసమర్పించాలన్నారు. గ్రామాలలో చనిపోయిన వారి వివరాల సేకరణకు సంబంధించి పంచాయతీకార్యదర్శులతో తక్షణమే ఎంపీడీవోలు టెలికాన్ఫరెన్స్ లేదా సమావేశం నిర్వహించి డేటానుసేకరించాలన్నారు. ఆర్డీవోలు తహసిల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించి ప్రక్రియను వేగవంతంచేయాలని ,వివరాలనుతాను ర్యాండంగా తనిఖీ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు ఇంచార్జ్ కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి లు మాట్లాడారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ కనపరచాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### జాతీయ క్రీడా దినోత్సవ పరుగును జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్




**నల్లగొండ, ఆగస్టు 28,( ప్రజాజ్యోతి ప్రతినిధి ):**

చదువుతోపాటు ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని, ప్రతిభ కనపరచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.జాతీయ క్రీడా దినోత్సవం మరియు హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతినిపురస్కరించుకొని గురువారం ఆమె మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ అర్ ) తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మేకల అభినవ్ స్టేడియం వరకు నిర్వహించిన



"జాతీయ క్రీడా దినోత్సవ పరుగు ను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక, శారీరక దారుఢ్యంపెంపొందుతాయ న్నారు. అంతేకాక క్రీడలతో ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, చురుకుగా పనిచేసేందుకు క్రీడలుఉపయోగప డతాయని అన్నారు. అలాంటి క్రీడల పట్ల జిల్లాలోని విద్యార్థులందరూ ఆసక్తి కనపరచాలని, క్రీడల్లో మంచి ప్రతిభను చూపించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలు క్రీడాజ్యోతిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మమ్మద్ అక్బర్ అలీ, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిపిఓ వెంకయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# యూరియా లేదు.. ఆత్మహత్య చేసుకుంట రైతు

**నార్కట్ పల్లి, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి ):**

యూరియా దొరకకపోవడంతో మోనో మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని నార్కట్ పల్లిలో ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఎల్లారెడ్డిగూడెం లో రైతు వేదిక వద్ద తెల్లవారు జాము నుంచి యూరియా కోసం ఎదురుచూస్తున్నామని తెలిపాడు. పంటలు ఎండిపోతున్న సమయంలో యూరియా సరఫరా లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామన్నాడు. నాలుగు ఎకరాల సాగు చేశానని, ఒక్క మందు కట్ట ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇక తనకు చావే శరణ్యమని వాపోయాడు.

# గుండ్లగూడెం రైల్వే గేట్, పాత హైవే సమస్యలు పరిష్కరిస్తా: ఎమ్మెల్యే బీర్ల ఐలన్న హామీ

**ఆలేరు, ఆగస్టు 28(ప్రజా జ్యోతి):**

ఆలేరు మండలం గుండ్లగూడ గ్రామం ఆనుకొని ఉన్న పాత హైవే సమస్యలను పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్థానికులకు హామీ ఇచ్చారు.ఆలేరు



మండలంగుండ్లగూడెం గ్రామంలో గల రైల్వే గేటు మరియు పాత జాతీయ రహదారి (ఎన్ హెచ్ హైవే)ను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలన్న గురువారం స్వయంగా పరిశీలించారు. గ్రామస్థులు, పార్టీ ప్రతినిధులు ఎమ్మెల్యేకు పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా రైల్వే గేటు మూసివేత కారణంగా ప్రజలు తరచుగా గంటల తరబడి ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో పాత హైవే దయనీయ పరిస్థితి వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలన్న మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నేను అర్థం చేసుకున్నాను. రహదారి పనులు త్వరలోనే ప్రారంభిస్తాం. రైల్వే గేట్ సమస్యను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులతో చర్చిస్తాను అని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులు దశల వారీగా పూర్తి చేస్తామని భరోసా కల్పించారు. ఇంతకుముందు గుండ్లగూడెం అఖిలపక్షం, సిపిఎం, కాంగ్రెస్ నేతలు కలిసి పాత హైవేను పరిశీలించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు పౌలు, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యమ అమరవీరులకు సిపిఐ ఘన నివాళి

ఆలేరు, ఆగస్టు 28(ప్రజా జ్యోతి):ఆలేరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం విద్యుత్ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశా ఆధ్వర్యంలో పలువురు అమరవీరులకు ఘనంగా నివాళి అర్పించారు. 2000వ సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో విద్యుత్ చార్జీలు పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేపట్టిన బషీర్బాగ్ నిరసన కార్యక్రమంలో, పోలీసుల లాఠీచార్జ్, గుర్రాల దాడులు, బుల్లెట్ల కాల్పులు జరిగి పలువురు మరణించిన విషయం తెలిసిందే. ఆ త్యాగాలు వృథా కావొద్దని, ఆ పోరాటాలు ప్రజల హక్కుల కోసం మైలురాళ్లుగా నిలిచాయని సిపిఐ నేతలు గుర్తుచేశారు.

# ఇంద్రిరమ్మ ఇళ్ల నిర్మాణంలో యాదాద్రి జిల్లా ముందంజ:జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి ఆగస్టు 28(ప్రజాజ్యోతి ప్రతినిధి)**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో యాదాద్రి జిల్లా ముందంజలో ఉందని కలెక్టర్ హనుమంతరావు అన్నాడు.నిరుపేదలకు సొంత ఇళ్లను అందించే లక్ష్యంతో అమలు చేస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లా లో వేగవంతం గా జరిగేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడత , రెండవ విడత పూర్తి స్థాయి లో గ్రౌండింగ్ పూర్తి అయినందున ఈ నెల లో రాష్ట్ర స్థాయి లో మన జిల్లా మొదటి స్థానం దక్కిన నేపథ్యంలో ప్రభుత్వం నుండి ప్రశంస పత్రం, ల్యాప్ టాప్ ను పీడీ హౌసింగ్ విజయసింగ్ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులను త్వరగా పూర్తి చేసి మన జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉండటానికి ప్రజాప్రతినిధులు,మండల స్పెషల్ అధికారులు, హౌసింగ్ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు,ఎంపీడీఓ లు,ఇంజనీరింగ్ ఎంపీవో, పంచాయతీ అధికారులు కృషి కృషి చేయడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయి లో అధికారులు నిర్మాణాల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ను ఎప్పటికప్పుడు సందర్శించి లబ్ధిదారులతో నిరంతర మాట్లాడుతూఇసుక, మొరం తదితర సామాగ్రి నిర్ణీత ధరలకు అందేలా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారన్నారని అన్నారు..జిల్లా లో మొత్తం 9495 ఇల్లు మంజూరు కాగా 7730 గ్రౌండింగ్ దశ లో ఉన్నాయన్నారు. ఇందులో 4951 బెస్మెంట్ లెవల్ లో, గోడల దశలో 387, స్లాబ్ స్థాయి కి 134 దశ కి చేరుకున్నాయన్నారు.. ఇందుకు గాను 44 కోట్ల 94 లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతా లోకి ప్రభుత్వం జమ చేసిందన్నారు. మిగతా ఇళ్ళు కూడా త్వరగా పూర్తి అయ్యేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలనీ,ఇందుకు లబ్ధిదారులు కూడా సహకరించి జిల్లా కి మంచి పేరు రావడానికి అందరూ కృషి చేయాలన్నారు.

# వర్షానికి కుంగి ప్రమాద భరితంగా మారిన కుర్రారం కల్వర్టు.



**రాజాపేట ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండలం కుర్రారం సమీపంలోని కల్వర్టు కుంగి ప్రమాద భరితంగా మారింది. దీంతో కల్వర్టు పైనుండి ప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నారు. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్న భయంతో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని కల్వర్టుపై ప్రయాణిస్తున్నారు. నీటి ప్రవాహం వస్తే తప్పకుండా కల్వర్టు కూలిపోతుందని ప్రయాణికులు చెబుతున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించాలని ప్రణీకులు కోరుతున్నారు. మండల కేంద్రమైన రాజాపేట నుండి కుర్రారం గ్రామాన్ని కలిపే రోడ్డు వెంట ఉన్న ఈ కల్వర్టు కూలే పరిస్థితి ఉండడంతో మండల కేంద్రం కు వెళ్లే మార్గం లేకుండా పోతుందనే ఆందోళన కుర్రారం గ్రామ ప్రజల్లో నెలకొంది.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన కొండ మల్లేష్ కుటుంబ సభ్యులు

రామన్నపేట ఆగస్టు 28 ప్రజాజ్యోతి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతికి బుధవారం రామన్నపేట ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొండ మల్లేశం మాలతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగాపురం లలిత లక్ష్మయ్య దంపతులు, నాయకులు గంగాపురం నరేష్, రాచకొండ స్వామి మహేష్,శివాజీ యూత్ నాయకులు గంగాపురం దినేష్ గౌడ్, చల్ల వినయ్,కొండ శశికాంత్ గౌడ్, కొండ సాయి గౌడ్,గోగు సాయి, కొండ గణేష్ గౌడ్, కదారి మత్స్యగిరి, బబ్బురి శ్రీనాథ్, కదారి శివ, చల్ల మల్లేష్, కదారి సందీప్ పాల్గొన్నారు.

## నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలి



**రామన్నపేట ఆగస్టు 28 ప్రజా జ్యోతి**

వినాయక నిమజ్జనంలో తగు జాగ్రత్తలు పాటించాలని రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని ఇంద్ర పాలనగరం గ్రామంలో ఉన్న చెరువును సందర్శించారు. నిమజ్జనంకు చేసిన ఏర్పాట్లను పరిశీలించి తగు జాగ్రత్తలు సూచనలు పాటించాలని తెలిపారు. వీరి వెంట ఎస్సై డి. నాగరాజు,మాజీ ఎంపీపీ పూస బాలమణి- బాలనర్సింహా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం మాజీ ఉన్నారు.

# విద్యుత్ ఉద్యమంలో అశువులు బాసిన అమర వీరులకి విప్లవ జోహార్లు

**మునగాల ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):-**



25 సంవత్సరాల క్రితం ఆగస్టు 28న నాటి చంద్రబాబు ప్రభుత్వ కర్కశ పాలనకు ఎదురుగా పెంచిన విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా ముగ్గురు వీరులు భలేయ్యారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. గురువారం సిపిఎం పార్టీ మునగాల మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ పోరాట అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28న చంద్రబాబు ప్రభుత్వ పాలనలో విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా 9 వామపక్ష కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాద్ నడిబొడ్డున బషీర్బాగులో చేపడుతున్న ప్రజలపై పోలీసులు సాగించిన దామనకాండ కాల్పుల్లో తమ ప్రాణాలను త్యాగం చేశారని అనేకమంది ప్రజల పైన పోలీసుల లాఠీ చార్జీలు కుర్రాళ్లతో తొక్కించి మరోజలియన్వాలాబాగును ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, మండల సీనియర్ నాయకులు చందా చంద్రయ్య, బి కృష్ణారెడ్డి, డి స్టాలిన్ రెడ్డి, శాఖ కార్యదర్శులు గద్దం పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి పోస్ట్ కార్డులు

**రామన్నపేట ఆగస్టు 28 ప్రజా జ్యోతి**

రామన్నపేట పట్టణ కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్టు కార్డుల కార్యక్రమం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీకి పోస్టు కార్డులను గురువారం పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ కార్డు లు పోస్ట్ చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ , ముఖ్య అతిథి రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న మండల అధ్యక్షులు నోముల శంకర్ మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య మాట్లాడుతూ



ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నటువంటి 250 గజాల ఇంటి స్థలం అదేవిధంగా జార?ండ్ ప్రభుత్వం తరహా ఉద్యమకారులకు25వేల పింఛన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు కొండె మల్లేశం గౌడ్, గుండ్లపల్లి బాలయ్య, ఆముద శ్రీనివాస్,మోటే అంజయ్య, పొత్కాని అశోక్, ఆళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# గణపతి పూజలో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ

**రామన్నపేట ఆగస్టు 28 ప్రజా జ్యోతి**

మండలంలోని బోగారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక విగ్రహం వద్ద గురువారం నాడు మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల ప్రగతికి, లక్ష్యాలకు ఎలాంటి విఘ్నాలు కలుగకుండా ఆ గణపతి అనుగ్రహించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో చిర్రగోని నవీన్, గోగు వెంకటరమణ,బద్దుల నరసింహ,గోగు యాదయ్య, తోట్లూరి వరుణ్,చిర్రగోని సాయి కుమార్, బద్దుల మహావీర్, బద్దుల సద్గురు, యాదవ సంఘం కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వరద ప్రవాహం దృష్ట్యా ఎవరూ వాగు దాటరాదు: జిల్లా కలెక్టర్ హనుమంతరావు





**ఆలేరు, ఆగస్టు 28(ప్రజా జ్యోతి):**

కొలనుపాక వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున వాగు పై ఎటువంటి ప్రయాణాలకు అనుమతి లేదని, వాగును దాటి ఎందుకు ఎవరు ప్రయత్నించరాదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. గురువారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో వరద పరిస్థితులను పరిశీలించారు. ఆలేరు, కొలనుపాక గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి పైకి వరద నీరు ప్రవహించడం వల్ల రాకపోకలు పూర్తిగా అంతరాయం కలిగాయి. ఆలేరు మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కొలనుపాక వాగును పరిశీలించారు. వరద నీరు పూర్తిగా తగ్గేవరకు ఎవరూ రహదారి దాటకుండా కఠిన చర్యలు తీసుకోవాలి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ ప్రాంతంలో పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు విధులు నిర్వహిస్తూ, ప్రమాదాలు జరగకుండా ప్రహార కాయాలని అన్నారు. ప్రజలు అజాగ్రత్తగా రహదారి దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్థులతో మాట్లాడుతూ మీ ప్రాణాలే మాకు ముఖ్యమని, వరద తగ్గేవరకు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటరాదని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులను సంప్రదించాలి" అని సూచించారు. ఈ సందర్భంగా వరద పరిస్థితిని నియంత్రించేందుకు చేపడుతున్న చర్యలను కలెక్టర్ సమీక్షించారు. అవసరమైతే రెవెన్యూ, పోలీసులు, గ్రామ పంచాయతీ సిబ్బందిని అదనంగా మోహరించాలని సూచించారు. ఈ తనిఖీలో ఆలేరు తహసీల్దార్ ఆంజనేయులు, పోలీసు అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం నిర్మాణానికి శంకుస్థాపన



**ఆలేరు, ఆగస్టు 28(ప్రజా జ్యోతి)**

ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రెండు కోట్ల డెబ్బై ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గోదాం పనులకు గురువారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు సులభంగా పంటను నిల్వ చేసుకునేందుకు ఆధునిక సదుపాయాలతో గోదాం నిర్మించనున్నామని తెలిపారు. రైతులకు మార్కెట్ యార్డుల్లో మెరుగైన సేవలు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గోదాం నిర్మాణం పూర్తయిన తర్వాత రైతులు తమ పంటను భద్రంగా నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తండు పాండురంగం గౌడ్, చిలువేరి బాలరాజు గౌడ్, ఆలేరు పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేష్ గౌడ్, డైరెక్టర్ కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, శివరాత్రి దానయ్య, మోతే మైసయ్య, సముద్రాల సత్యనారాయణ, ఎగిడి యాదగిరి, విట్టల్ నాయక్, పుచ్చల జాంగిర్, ఎల్లెందుల మల్లేశం గౌడ్, ఎండి నసీరుద్దీన్, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు నూనె మంతల వెంకటేశ్వర్లు గౌడ్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి పద్మజ, అసిస్టెంట్ సెక్రటరీ దివ్య సిహెచ్, సూపర్వైజర్ శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ వి.ఆంజనేయులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎజాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోనరోజు వెంకటేశ్వరరావు, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిలే మహేందర్ గౌడ్, బహుదూర్ పేట మాజీ సర్పంచ్ కూళ్ల నరసింహులు, మాజీ ఎంపీటీసీ ఆర్య ప్రశాంత్ గౌడ్, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి బుడగ పెంటయ్య గౌడ్, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల షాపును తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

**తుంగతుర్తి(తిరుమలగిరి), ఆగస్టు 28, (ప్రజా జ్యోతి) :**

తిరుమలగిరి మున్సిపాలిటీ- కేంద్రంలోని వాసవి ట్రేడర్స్ ఫర్టిలైజర్ షాపును విజిలెన్స్ సిఐ మాచర్ల దశరథ టీ-మ్ అధికారులు గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా షాపులోని స్టాక్‌ను పరిశీలించగా ఈపాస్‌లో యూరియా స్టాక్ ఫిజికల్‌లో ఉన్న నిల్వలకు 13బస్తాల వ్యత్యాసం ఉన్నట్లు- గమనించామని అనంతరం షాపు యజమానుని వివరణ కోరగా రైతులు బిల్లులు చేర్చుకున్నారు. కానీ ఇంకా తీసుకుపోలేదని వివరణ ఇచ్చారని తెలిపారు. రికార్డులను తనిఖీ చేశారు. పనిష్మెంట్ స్టాప్ సేల్స్ నోటీ-సు జారీ చేయడం జరిగిందని పూర్తి నివేదిక పై అధికారులకు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. షాపులలో ఉన్న యూరియా నిలువలను రైతులకు ఇబ్బందులు లేకుండా అందించాలని కోరారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు ఉన్నారు.



# బహుదొడ్డి స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఆదర్శం -ములకలపల్లి రాములు

**మునగాల ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):-**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కొక్కిరేణి మాజీ సర్పంచ్ బహుదొడ్డి రామారావు సతీమణి అమరజీవి బహుదొడ్డి స్వరాజ్యం జీవితం ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. గురువారం కొక్కిరేణి గ్రామంలో అమరజీవి కామ్రేడ్ బహుదొడ్డి స్వరాజ్యం సంస్మరణ సభ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కొక్కిరేణి గ్రామంలో జరిగిన ఈ సభకు సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షత వహించగా ఈ సభకు ముఖ్య అతిథిగా ములకలపల్లి రాములు హాజరై ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ కొక్కిరేణి గ్రామంలో




సిపిఎం పార్టీ అభివృద్ధిలో క్రియాశీలకమైన పాత్ర పోషించిందని అందుకు స్వరాజ్యం జీవితం చిరస్మరణయం నేటి తరానికి ఆదర్శమని వారు కొనియాడారు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో అనేక కష్టాలు నష్టాలు ఇబ్బందులు వచ్చిన మొక్కవోని ధైర్యంతో రామారావు గారి కుటుంబానికి అండదండలిచ్చిన గొప్ప నాయకురాలని అన్నారు నాడు జరిగిన అనేక పోరాటాల్లో వారి ఇల్లే విప్లవ కేంద్రంగా భోజనశాలగా అనేకమంది మహా నాయకులకు ఆ కుటుంబం రక్షణ కల్పించిందని అందులో స్వరాజ్యం పాత్ర అద్వితీయం అని ఆయన కొనియాడారు ఆమె నిరంతరం ప్రజలతో నిత్య సంబంధాలు కలిగి ఉండేదని ధనిక రైతు కుటుంబంలో పుట్టినప్పటికీ దళిత బలహీన వర్గాల పట్ల సామాజిక అసమానతలను పక్కకు పెట్టి అందరి మనిషిలా ఆదర్శమూర్తి గా ప్రజల మన్ననలు చూరగొన్న గొప్ప నాయకురాలని స్వరాజ్యం అని ఆయన అన్నారు 1962లో బహుదొడ్డి రామారావు గారితో ఆదర్శ వివాహం చేసుకొని వారిద్దరూ కడవరకు సంపూర్ణమైన విప్లవ జీవితాన్ని గడిపారని ఆయన గుర్తు చేశారు రామారావు సింగిల్ విండో చైర్మన్గా గ్రామపంచాయతీ సర్పంచ్ గా లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ గా అనేక బాధ్యతలు నిర్వహిస్తున్న తరుణంలో మార్క్సిస్టు పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న సందర్భంలో రామారావుకు వెన్నంటి నిలబడి ధైర్యానిచ్చిన గొప్ప నాయకురాలు స్వరాజ్యం అని అన్నారు వారి కుటుంబం ఎంతోమందికి ఆదర్శమని మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య మేదరమెట్ల పుల్లయ్య చౌదరి గ్రామ మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం సింగిల్ విండో డైరెక్టర్, నీదిగొండ షంబయ్య యానాల సోమయ్య అంబటి బిక్షమయ్య వెలదండ సిపిఎం గ్రామ కార్యదర్శి ములకలపల్లి కాశయ్య వెలిదండ మాజీ ఎంపీటీసీ యానాల సుశీల డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వట్టేపు చిన్న సైదులు ములకలపల్లి సైదులు మామిడి గురుమూర్తి ములకలపల్లి నాగరాజు ఇంటూరు హుస్సేన్ గల్లా సుధాకర్ గడ్డం చిన్న అంజయ్య మహిళా సంఘం నాయకురాలు పాలపాటి ఎల్లమ్మ యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జోహార్ అర్పించారు.

# ఓటర్ లిస్టులో అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

**మునగాల ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండలంలోని 22 గ్రామపంచాయతీలలో స్థానిక ఎన్నికలకు సంబందించిన గ్రామపంచాయతీ ఓటర్ లిస్ట్ వార్డుల వారీగా ఆయా గ్రామపంచాయతీలలో గురువారం అధికారులు ప్రదర్శించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం, పోలింగ్ స్టేషన్ లిస్ట్ ను ప్రదర్శించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో 22 గ్రామపంచాయతీల కు సంబంధించిన 210 వార్డుల ఓటర్ లిస్ట్ డ్రాఫ్ట్ ప్రదర్శించారు. ఈ ఓటర్ లిస్టులను స్థానికులు పరిశీలించుకుని అభ్యంతరాలు, సూచనలు ఉంటే 30.8.2025 లోగ దరఖాస్తు ఇవ్వవలసిందిగా ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నరేష్ , పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచుల పెండింగ్ బిల్లులకై మంత్రి పొన్నంకు వినతి



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)

తెలంగాణలోని సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇప్పించాలని కోరుతూ గురువారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మాజీ సర్పంచ్లు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతున్న దృష్ట్యా కనీసం ఇప్పుడైనా సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. లేనిచో మరింత మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉన్నదని మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దగూడెం మాజీ సర్పంచ్ మన్నే పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గల్లీ గల్లీలో కొలువుదీరిన గణనాథులు



హాలియా,ఆగస్టు28(ప్రజా జ్యోతి)

వినాయక చవితి పర్వదినం సందర్భంగా బుధవారం హాలియా పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాధులను అత్యంత శోభాయమానంగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు.భక్తులు పత్రి పండ్లు కొనుగోలు చేసేందుకు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచే పట్టణంలోని దుకాణాల వద్ద సందడి నెలకొంది.వేద పండితుల చేత వినాయక వ్రతకల్పాలు నిర్వహించారు.ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మండపాలను ప్రత్యేకంగా అలంకరించి ఉత్సవాలను ప్రారంభించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పోలీసులు ఆయా మండపాల వద్ద ఏర్పాట్లను సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షిస్తున్నారు.

## ఘనంగా అక్కినేని నాగార్జున పుట్టినరోజు వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 28(ప్రజాజ్యోతి):ప్రముఖ సినీ హీరో అక్కినేని నాగార్జున పుట్టినరోజు వేడుకలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోగురువారం యువ సామ్రాట్ అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి నరేందర్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్ చేతుల మీదుగా రోగుల బంధువులకు అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగార్జున అభిమానులు సమాజ సేవలో ముందుండాలన్నారు. పేదవారికి అల్పాహారం పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో మెగాస్టార్, యువ సామ్రాట్, సూపర్ స్టార్,పవర్ స్టార్,అభిమానులు మత్రి రాజశేఖర్,ఎలుగూరి రాంబాబు గౌడ్,నాగరాజు, సూరి,మాస్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# బ్రిడ్జిల నిర్మాణం చేపట్టి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలి

**– జాతీయ మానవ హక్కుల జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి)



యాదాద్రి భువనగిరి జిల్లాలో గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు రోడ్లన్నీ జలమయమై వాగులు వంకలు చెర్లు పొంగిపొరడంతో రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారింది కావున వెంటనే ప్రభుత్వం స్పందించి బ్రిడ్జిల నిర్మాణం చేపట్టి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని జాతీయ మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలతో చాలా చోట్ల గ్రామాల నుంచి బయటికి ప్రజలు వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. ఆత్మకూరు, భూదాన్ పోచంపల్లి, రుద్రారం మూసీ నది దాటలేని పరిస్థితిలో ఉన్నారు. కొలనుపాక గ్రామంలో ఊరికి రెండు వైపులా వాగు ఉండడంతో అక్కడి ప్రజలు అత్యవసర సమయంలో కూడా బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. ఇలా చాలాచోట్ల ఇబ్బందికరంగా ఉన్నది కాబట్టి తక్షణమే ప్రభుత్వం గాని కలెక్టర్ గానీ వీటికి త్వరితగతిన సమస్యలను నిర్మూలించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

# పట్టణంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు పాల్గొన్న భక్తులు**

నాగార్జునసాగర్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి



నాగార్జునసాగర్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు హిల్ కాలనీ,పైలాన్ కాలనీలోని 40 గణేష్ మండపాలను ఏర్పాటు చేశారు. మండపాల వద్ద ఉదయము సాయంత్రము స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు కూడా పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు గణేష్ మండపాల వద్ద రంగురంగులవిద్యుత్ దీపాలతోటి ఎంతో సుందరంగా అలంకరించారు.గీతా మందిరం వద్ద,పైలాన్ కాలనీలోని గీతా మందిరం వద్ద గణేష్ మండపంలో స్వామివారికి ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు భక్తులు కూడా అధిక సంఖ్యలో హాజరవుతున్నారు ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గంగపుత్ర గణేష్ యూత్ ఆధ్వర్యంలో పైలాన్ కాలనీలోని గంగపుత్ర గణేష్ యూత్ ఆధ్వర్యంలో 20వ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు కూడా చేశారు ఈ కార్యక్రమంలో అర్చకులు ఉప్పల శ్రీపాద శాస్త్ర ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పిల్ కాలనీలోని విజయ విహార అతిథి గృహంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాలలో మేనేజర్ కిరణ్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# హనుమంతుల గూడెంలో ఓట్ల అవకతకలపై విచారణ జరపాలి

మఠంపల్లి ఆగస్టు 28 ప్రజా జ్యోతి



మఠంపల్లి మండలం హనుమంతుల గ్రామపంచాయతీలో గురువారం వెలువడిన ఓటర్ జాబితాలో వార్డుల పరంగా ఉన్న ఓటర్లను,ఒక వార్డులో ఉండాల్సిన ఓట్లను అదే వార్డులో నమోదు చేయకుండా పంచాయతీ కార్యదర్శి తన ఇష్టానుసారంగా నమోదు చేశాడని పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన కొంతమంది ఓటర్లతో కలిసి మాజీ సర్పంచ్ భర్త అయినా బారెడ్డి సీతారాం రెడ్డి మండల పరిషత్ అధికారి వెంకటాచారి వినతి పత్రం అందజేశారు.వివరాల్లోకెళితే రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఓటరు జాబితాను ప్రదర్శించారు.ఆ జాబితాను పరిశీలించగా ప్రభుత్వ ఎన్నికల నియమ నిబంధనల ప్రకారంగా తయారు చేయవలసిన ఓట్లను అదే వార్డులో నమోదు చేయకుండా వేరేవార్డులో ఒక వార్డులో ఉండాల్సిన ఓట్లను వేరొక వార్డులో ఓట్లను నమోదు చేశారు.పంచాయతి కార్యదర్శి నియమ నిబంధనలు పాటించకుండా ఏకపక్షంగా వ్యవహరించి ఓట్ల జాబితా తయారు చేశాడని అక్కడి ఓటర్లు వాపోతున్నారు.దీనిపై ఉన్నత అధికారులు స్పందించి ఎన్నికల నియమ నిబంధన ప్రకారంగా ఓటర్ జాబితాను ప్రదర్శించి పంచాయతీ కార్యదర్శి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన ఎస్ఐ క్రాంతి కుమార్

నార్కట్ పల్లి, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):

నార్కెట్ పల్లి స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన వినాయకుని వద్దా ప్రత్యేక పూజలు కార్యక్రమంలో నార్కట్ పల్లి స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ వేద బ్రాహ్మణులచే ప్రత్యేక పూజ లు గురువారం నాడు సాయంత్రం నిర్వహించారు. అనంతరం క్రాంతి కుమార్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ సిబ్బంది భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని ఆయన అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందికి తీర్థ ప్రసాదాలు మిఠాయిలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య. నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు సటు సత్తయ్య . నార్కట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ గౌడ్. మల్లె పోయిన సైదులు. గిల్లి మల్లేష్. ఉదయ్. కాని స్టేబుల్ రమేష్. గిరి. శ్రీనివాసు. తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిషేధిత ఆటలు ఆడవద్దు -మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్



**మునగాల ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):-**

మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామం లో కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ నిషేదిత పేకాట ఆడుతున్నారు అని నమ్మదగిన సమాచారం రాగా మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తన సిబ్బంది తో తాడ్వాయి గ్రామం లో తాళం వేసి ఉన్న కోట ప్రవీణ్ అనే వ్యక్తి ఇంట్లో పేకాట ఆడుతున్న అదే గ్రామానికి చెందిన కోట వెంకన్న, జిల్లెపల్లి నరేష్, కోట వెంకన్న, కోట అలీబాబు అనే వారిని పట్టుబడి చేసి వారి వద్ద నుండి రూ. 15,230/- నగదు, 4 మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ తెలిపినారు.

# ఓటర్ల జాబితాలు రెడీ



**మునుగోడు, ఆగస్టు, 28, (ప్రజా జ్యోతి)**

మునుగోడుమండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం దగ్గర విలేకరుల సమావేశంలో ఎంపీడీవో జి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈరోజు మునుగోడు మండలం లోని అన్ని గ్రామాలలో మరియు మండల పరిషత్తు కార్యాలయంలో, వార్డు వారి గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటరు జాబితా మరియు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాలను పరిశీలించడం జరిగినది. ఈరోజు నుండి ఈ నెల 30వ తేదీ వరకు ఇట్టి జాబితాల పై అభ్యంతరాలను ఆయా గ్రామ పంచాయతీలలో స్వీకరిస్తారు. ఇట్టి విషయమై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తేదీ 30-08-2025 రోజున ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడమైనది. జరిగింది.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండు రోజుల శిక్ష

**నాగార్జునసాగర్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తికి కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు గురువారము పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపారు,సాగర్ ఎస్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పీఏ పల్లి మండలానికి చెందిన,ఇస్లావత్ రాము తండ్రి రాజ్య,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో బి,ఏ,సి, లెవెల్,512 వచ్చిందని తెలిపారు,ఈ వ్యక్తిని నిడమనూరు కోర్టుకు,ప్రవేశపెట్టగా,కోర్టు మెజిస్ట్రేట్ స్వప్న డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు,ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఆయన అన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రికి వీల్ చైర్ బహుకరణ





**కోదాడ టౌన్,ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):**

కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల కొరకు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం వీల్ చైర్ ను ట్రస్ట్ సభ్యులు ఆసుపత్రి వైద్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వీల్ చైర్ ఎంతగానో ఉపయోగపడుతుందని సహకరించిన దాతలు శివకోటి ఆంజనేయులు, కామాక్షమ్మ జ్ఞాపకార్థం శివకోటి ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చేస్తున్న సామాజిక సేవ అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి చారు గండ్ల ప్రవీణ రాజశేఖర్, పబ్బ గీత, వంగవీటి రామారావు, శ్రీనివాసరావు, పత్తి నరేందర్, వెంకటరమణ, స్వాతి, ప్రసాద్, వైద్యులు నరసింహ, లావణ్య, జ్యోతి రమేష్ కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కాలుజారి వ్యక్తి మృతి

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)**



గణేష్ మండపం వేస్తున్న తరుణంలో ప్రమాదవశాత్తు కాలుజారి వ్యక్తి మృతి చెందిన ఘటన భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోజున పట్టణ కేంద్రంలోని లక్ష్మణ్ నగర్ కాలనీలో విజేత యూత్ క్లబ్ గణేష్ మండపం వేయటానికి అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు అయిన పోతగల్ల సత్యనారాయణ, గురు కృష్ణ, పెద్దల శ్రీనివాస్ కూలీపానికి వెళ్లి గణేష్ మండపం వేస్తూ ఉండగా, పోతాగల్ల సత్యనారాయణ అను వ్యక్తి మండపం పైకి ఎక్కి టార్పాలిన్ కవరు వేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తలకు బలమైన గాయలై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.మృతుడి భార్య శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

# అన్ని విఘ్నాలను తొలగించే స్వామి విఘ్నేశ్వరస్వామి.. మార్కెట్ చైర్మన్ వెంకటయ్య

చౌటుప్పల్, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి ) : మనం చేసే పనులలో విఘ్నాలను తొలగించి మంచి జరిగేలా ఆశీర్వదించే స్వామి విఘ్నేశ్వర స్వామి అని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ఏర్పాటుచేసిన శ్రీ వినాయక స్వామికి ఆకుల ఇంద్రసేనారెడ్డి తో కలిసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ లను పాత్రికేయులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు, నాయకులు పాల్గొన్నారు.



# డాక్టర్ రామ్ ప్రసాద్ ఆకస్మిక మరణం బాధాకరం

## సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి

**చౌటుప్పల్, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి ) :**



చౌటుప్పల్ పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ శికిలమెట్ల రాంప్రసాద్ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం చాలా బాధాకరమని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి తెలిపారు. డాక్టర్ రాంప్రసాద్ దశదినకర్మ సందర్భంగా ధర్మోజి గూడెం గ్రామ సమీపంలోని శ్రీ జయ కన్వెన్షన్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, డాక్టర్లు, పాత్రికేయులు, మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ రాంప్రసాద్ ప్రైవేటు డాక్టర్ గా, ప్రభుత్వ వైద్య అధికారిగా చౌటుప్పల్ పరిసర ప్రాంత ప్రజలకు మూడు దశాబ్దాలకు పైగా సేవా భావంతో మెరుగైన వైద్య సేవలు అందించి అందరి మన్ననలు పొందారన్నారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ అందరి అభిమానాన్ని పొందిన డాక్టర్ రాంప్రసాద్ ఆకస్మిక మరణించడం ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆట పాటలతో భజన కీర్తనలతో మండపాల వద్దకు గణేశుడు

**చండూరు ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)**



తెలుగు రాష్ట్రాలలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా మొదలైనవి. చండూరు మండలంలోని అన్ని గ్రామాలలో వాడ వాడలో గణపతి మండపాలు అందమైన అలంకరణతో విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆట,పాటలతో,భజన కీర్తనలతో చిన్న,పెద్దలు అందరూ కలిసి ఊరేగింపుగా మహిళల హారతులతో మండపాలలో ప్రతిష్టించారు. చండూరు మున్సిపల్ కేంద్రంలోని భవాని శంకర్ నగర్ లోని నెలకొల్పిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

# భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మఠంపల్లి ఆగస్టు 28 ప్రజా జ్యోతి




భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మఠంపల్లి ఎస్ఐ పి.బాబు సూచించారు.గురువారం కురిసిన భారీ వర్షాలకు రైతుల పంట పొలాలో విద్యుత్ మోటర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు.వాగులు, చెరువుల వద్దకు ప్రజలు ఎవ్వరూ వెళ్లవద్దన్నారు. అత్యవసరం ఐతేనే బయటకు రావాలని సూచించారు.తడిసిన చేతులతో స్విచ్ బోర్డులు విద్యుత్ పరికరాలు ముట్టుకో వద్దని, చిన్నారులను విద్యుత్ ప్రకృతి దగ్గరకు వెళ్లకుండా చూసుకోవాలని అన్నారు.

# పాలేరు వాగులో యువకుడు గల్లంతు

### రిస్క్యూ టీం, పోలీసుల గాలింపు

### వరద ఎక్కువగా ఉండటం వల్ల ఇంకా దొరకని యువకుడి జాడ

అనంతగిరి ఆగస్టు 28 ప్రజా జ్యోతి:

అనంతగిరి మండలంలో ప్రవహించే పాలేరు వాగులో గోండియా గ్రామానికి చెందిన యువకుడు గల్లంతయ్యాడు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు గ్రామంలో బ్రిడ్జి వద్దకు వెళ్లారు ఈ క్రమంలో ఒక యువకుడు ప్రమాదవశాత్తు కాలుజారు పడ్డాడని,కొంతమంది బ్రిడ్జి వద్ద నుంచి అవతల ఒడ్డుకు దాటుదామా అంటూ ముగ్గురు యువకులు పందెం పెట్టుకున్నారని స్థానికులు చెబుతున్నారు ఈ విషయంపై పూర్తి సమాచారం రావాల్సి ఉందని గల్లంతయిన యువకుడు గొండ్రియాల గ్రామానికి చెందిన కిన్నెర ఉపేందర్ గా తెలుస్తుంది ఘటన స్థలానికి చేరుకున్న అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ రిస్క్యూ టీం మరియు పోలీసులు యువకుడు కోసం గాలింపు చర్యలు చేపట్టారు వరద ఉదృతి ఎక్కువగా ఉండటంతో యువకుడు జాడ ఇంకా తెలియలేదు ఇదిలా ఉండగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాలేరు వాగు ఉధృతంగా ప్రవహించడం అధికారులు కూడా ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తున్నారు దయచేసి వాగుల వద్దకు వెళ్ళొద్దని,చేపలు పట్టవద్దని అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.



# అనంతగిరిలో గంజాయి ముఠా అరెస్ట్

### గంజాయిని సేవించడంతోపాటు ఇతరులకు విక్రయిస్తున్న వైనం

### నలుగురు నిందితులు అరెస్టు, పరారీలో ఇద్దరు నిందితులు

### కోదాడ రూరల్ సీ.ఐ కె ప్రతాప్ లింగం





అనంతగిరి ఆగస్టు 28 ప్రజా జ్యోతి:

అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని మొగలాయికోట గ్రామ శివారులో కృష్ణాపురం గ్రామానికి వెళ్ళు దారిలో గల పెరుమాల బండ వద్ద నిషేధిత గంజాయిని విక్రయిస్తూ, సేవిస్తుండగా గురువారం ఉదయం 9:30 సమయంలో అనంతగిరి పోలీసులు అరెస్టు చేశారు అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నేరస్తులు ఆరుగురు స్నేహితులు మరియు ఒకరికొకరు పరిచయస్తులు వీరు గంజాయి తాగడానికి అలవాటు అయ్యి గత కొన్ని రోజుల నుండి అక్రమంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో గంజాయిని త్రాగడంతో పాటు విక్రయించడానికి కూడా అలవాటు అయినారు ఇట్టి క్రమంలోనే ఆగస్టు 28వ తేదీన గురువారం ఉదయం సమయంలో నేరస్తుడైన మేళ్లచెరువు గ్రామానికి చెందిన ఓర్సు సాయిచరణ్, కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన షేక్ అలీమ్ (ఎలియాస్ సన్నీ తండ్రి మదర్ సాహెబ్) మరియు మాలోతు సాయికుమార్ (ఏలియా సాయి తండ్రి లక్ష్మాల)ను కలిసి చేరి 100 గ్రాముల గంజాయిని ఇచ్చి తన మోటార్ సైకిల్ పై వెళ్లి మొగలాయికోట గ్రామానికి వెళ్లి, ఆ గ్రామ శివారులో గల కిష్టాపురం గ్రామానికి వెళ్ళుదారిలో పెరుమాల బండ వద్ద చెందిన సోమసాయి (ఎలియాస్ సాయికృష్ణ తండ్రి సత్యనారాయణ) మరియు కాపుగల్లు గ్రామానికి చెందిన మక్కా భాస్కర్ తండ్రి వెంకటయ్యలను అమ్మి వారి వద్ద నుండి తలా వెయ్యి రూపాయలు తీసుకొని రమ్మని చెప్పగా అతని ఆదేశాల మేరకు వీరిద్దరూ మోటార్ సైకిల్ పై మొగలాయికోట గ్రామ శివారులో గల పేరుమల బండ వద్దకు వెళ్లి సోమసాయి( ఏలియాస్ సాయి కృష్ణ) మరియు మక్కా భాస్కర్లకు గంజాయిని అమ్మడానికి ప్రయత్నిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు అనంతగిరి పోలీసు వారు మాటువేసి పట్టుబడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 200 గ్రాములు గంజాయిని,మోటార్ సైకిల్ ను, రెండు సెల్ ఫోన్ లను,2000 రూపాయలు లను మరియు గంజాయిని త్రాగడానికి ఉపయోగించే రెండు పేపర్ కవర్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది. ఇట్టి గంజాయి విలువ సుమారు 5000 రూపాయల వరకు ఉంటుందని పైన తెలిపిన నేరస్థులను కోర్టు నందు హాజరు పరచడం జరుగుతుందని కోదాడ రూరల్ సి ఐ కే ప్రతాప్ లింగం తెలిపారు అందులో ఇద్దరు నిందితులు పరారీ లో ఉన్నట్లు తెలిపారు వారి వివరాలు ఓర్సు సాయిచరణ్ మేళ్లచెర్వు, సోమహర్షవర్ధన్ అనంతగిరి వీరిద్దరూ పరారీలో ఉన్నారని తెలిపారు ఇట్టి స్పెషల్ టాస్క్ లో కోదాడ రూరల్ సీఐ కే ప్రతాప్ లింగం, అనంతగిరి ఎస్సై ఎం నవీన్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది అయిన రమేష్, నిరంజన్,ఏడుకొండలు మరియు సక్రు లు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలన

### మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి

చౌటుప్పల్, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి ) :

వినాయక నవరాత్రి ఉత్సవాలను ముగించుకొని సెప్టెంబర్ 5, 6 తేదీలలో నిర్వహించే విగ్నేశ్వర స్వామి మండపాల నిమజ్జనం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండలంలోని పెద్ద కొండూరు గ్రామ సమీపంలో ఉన్న పెద్ద చెరువు వద్ద చేస్తున్న గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను గురువారం మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామిరెడ్డి పరిశీలించారు. చెరువు వద్ద కట్టమీద ఉన్నటువంటి పిచ్చి మొక్కలను కంపచెట్లను తొలగించి, రోడ్డు కు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు. ఇట్టి పనులను త్వరగా పూర్తి చేయాలని, రోడ్ల మీద ఉన్న గుంటలను పూడ్చాలని సిబ్బందికి తెలిపారు, బారికేడ్లను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ఆర్ అండ్ బి ఏ ఈ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య , ఆర్వో శ్రీధర్ రెడ్డి, ఎస్సై హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, పెద్ద కొండూరు పంచాయతీ సెక్రెటరీ శ్రీశైలం ,టీడబ్ల్యూఐ లు సంతోష్, సునిల్, జవాన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో వరద బీభత్సం..

### రంగంలోకి దిగిన సైన్యం, వాయుసేన

### తెలంగాణను ముంచెత్తిన భారీ వర్షాలు, వరదలు

### సహాయక చర్యల కోసం రంగంలోకి భారత సైన్యం

### కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో చిక్కుకున్న 30 మంది

### బాధితుల రక్షణకు వాయుసేన హెలికాప్టర్ ఏర్పాటు

### కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో రాజ్?నాథ్ సింగ్ ఆదేశాలు

**హైదరాబాద్,**

తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర వరదలకు దారితీశాయి. కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో వరద నీటిలో సుమారు 30 మంది చిక్కుకుపోవడంతో వారిని రక్షించేందుకు భారత వాయుసేన రంగంలోకి దిగింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన విజ్ఞప్తి మేరకు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెంటనే స్పందించి సహాయక చర్యల కోసం హెలికాప్టర్‌ను పంపాలని ఆదేశాలు జారీ చేశారు. బండి సంజయ్ నేరుగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. దీంతో హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లోని అధికారులకు తక్షణ ఆదేశాలు అందాయి. ఫలితంగా, వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వాయుసేన హెలికాప్టర్ సిద్ధమైంది. మరోవైపు, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వరద పరిస్థితి అత్యంత తీవ్రంగా ఉండటంతో భారత సైన్యం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ఆర్మీకి చెందిన ప్రత్యేక బృందాలు (ఫ్లడ్ రిలీఫ్ కాలమ్స్) రంగంలోకి దిగి, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తున్నాయని సదరన్ కమాండ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్మీ ఇంజనీరింగ్ టాస్క్‌ఫోర్స్‌లు దెబ్బ తిన్న రహదారులను పునరుద్ధరిస్తూ, అడ్డంకులను తొలగిస్తున్నాయి. వైద్య బృందాలు బాధితులకు తక్షణ సేవలు అందిస్తున్నాయి. ప్రత్యేక బోట్లు, ఇతర పరికరాలతో వరదల్లో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు, వారికి అవసరమైన సహాయక సామగ్రిని అం దజేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు వరద నీరు పోటెత్తుతోంది. నల్గొండ జిల్లాలోని డిండి ప్రాజెక్టులోకి ప్రమాదకర స్థాయిలో వరద ప్రవాహం కొనసాగుతోంది. అలాగే, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి భారీగా ఇన్‌ఫ్లో వస్తుండటంతో అధికారులు 18 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# తెలంగాణకు ఆర్మీ హెలికాప్టర్ల రాక ఆలస్యం..

### రంగంలోకి దిగిన బండి సంజయ్!

### వరద సహాయక చర్యలకు ఆర్మీ హెలికాప్టర్ల రాక ఆలస్యం

### రక్షణ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడిన బండి సంజయ్

**హైదరాబాద్,**

ప్రతికూల వాతావరణమే ఆలస్యానికి కారణమని వెల్లడించిన అధికారులుతెలంగాణలో వరద సహాయక చర్యల కోసం ఆర్మీ హెలికాప్టర్ల రాక ఆలస్యం కావడంతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రంగంలోకి దిగారు. ఆయన నేరుగా రక్షణ శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి పరిస్థితిపై ఆరా తీశారు. రాష్ట్రంలో వరదల తీవ్రత, సహాయక చర్యల ఆవశ్యకతను వారికి వివరించారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాతావరణం పూర్తిగా ప్రతికూలంగా మారిందని, ఇదే హెలికాప్టర్ల రాకకు ప్రధాన అడ్డంకిగా నిలిచిందని రక్షణ శాఖ అధికారులు బండి సంజయ్‌కు తెలిపారు.

# 4 మంది అధికారులు సస్పెండ్ అయిన తీరుమారని మండల పరిషత్ అధికారుల వ్యవహారం




**మఠంపల్లి ఆగస్టు 28 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామపంచాయతీ నుండి కొత్త పంచాయతీగా ఏర్పడిన క్రింది తండా ఓటర్ జాబితాలో అవకతవకలపై పాల్పడిన అప్పటి ఎంపీడీవో,ఎంపీఓ,కార్యదర్శి,టైపిస్ట్ ఓట్ల అవకతవకల విషయంలో డ్రాఫ్ట్ జాబితా సక్రమంగా ఉన్నప్పటికీ తుది జాబితాలో అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలడంతో కలెక్టర్ తేజస్ నందలాల్ ఫిబ్రవరి 24వ తేదీన నలుగురిపై సస్పెన్షన్ వేటు వేశారు.అదే గ్రామంలో గురువారం ప్రభుత్వ ఎలక్షన్ కమిషన్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రకటించిన ఓటర్ల జాబితా ఎలక్షన్ కమిషనర్ నియమ నిబంధనల ప్రకారంగా వార్డుల విభజన ఇష్టానుసారంగా చేశారని అక్కడి ఓటర్లు వాపోతున్నారు.ఫిబ్రవరి నెలలో జిల్లా పంచాయతీ అధికారి వార్డుల విభజన ఇంటి ఇంటికి తిరిగి రాసుకొని ఓటర్ డ్రాఫ్ట్ తయారు చేసినారు.గురువారం విడుదల చేసిన ఓటర్ల జాబితాలో తప్పుల తడకగా చేశారని ఇంటింటికి తిరిగి వార్డుల విభజన చేయాలని అక్కడి ఓటర్లు కోరుతున్నారు దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం

### ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 246,997,క్యూసెక్కులు

### ప్రాజెక్టు26 క్రస్ట్ గేట్ల ద్వారా,201,864 లక్షల క్యూసెక్కులు

### నీటిమట్టం 584.80 అడుగులకు చేరుకుంది

**నాగార్జునసాగర్ ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది,గురువారం సాయంత్రానికి,ప్రాజెక్టు,ఇన్ ఫ్లో 246,997 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు కొనసాగుతుంది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు,ఔట్ ఫ్లో,246,997, క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది,26 ప్రధాన రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా,నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,క్రస్ట్ గేట్ల ద్వారా 201,864, క్యూసెక్కుల,నీరు కొనసాగుతుంది,26 గేట్లు5 అడుగులు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం 584.80 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 304.4680,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 9,019,క్యూసెక్కులు,ఎడమ కాల్వ నీటిని నిలిపివేశిన అధికారులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 33414,క్యూసెక్కులు ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400,క్యూసెక్కులు ,ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారు.

